క్లుప్తంగా

తంబళ్లపల్లె ఎంపీడీఓగా బాపూజీ పట్నాయక్

తంబళ్లపల్లె : మండల పరిషత్ కార్యాలయం ఎంపీడీఓగా బాపూజీపట్నాయక్ శుక్రవారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. ఈయన గతంలో రామాపురంలో డిప్యూటీ ఎంపీడీఓగా బాధ్యతలు నిర్వహిస్తూ పదోన్నతిపై ఇక్కడికి వచ్చారు. ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యల పరిష్కారం కోసం, మండల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం



క్రికెట్ టోర్నీ ప్రారంభిస్తున్న రామచంద్రారెడ్డి

రామసముద్రం : క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుందని వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షులు, జెడ్పీటీసీ రామచంద్రారెడ్డి తెలిపారు. దసరా ఉత్సవాలను పురస్కరించుకొని ఆర్. నడింపల్లి గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ సందర్భంగా టోర్నమెంట్‌కుకు పరిసర ప్రాంతాల నుంచి సుమారు 30 టీములు హాజరయ్యాయి.

పేద కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలి



పీలేరు కార్యాలయంలో మాట్లాడుతున్న కత్తి రామలింగారెడ్డి

పీలేరు రూరల్ : జానపద పేద కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలని శ్రీలక్ష్మీవెంకటేశ్వర నాట్య కళామండలి అధ్యక్షుడు కత్తి రామలింగారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం విజయదశమి సందర్భంగా తిరుపతిరోడ్డులోని జానపద కళాకారుల కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జానపద కళాకారుల సేవలను ప్రభుత్వం గుర్తించాలన్నారు. దాత మాధవ రెడ్డి కళాకారుల ట్రస్టుకు రూ.50వేలు సహాయం చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో కళాకారుల సంఘం నేతలు శ్రీనివాసులు, జి.రామాంజనేయరెడ్డి, డి.క్రిష్ణయ్య, నారాయణ తదితరులు పాల్గొన్నారు.


అక్రమ కేసులతో వేధింపులు తప్ప సాధించిందేమీ లేదు



ఎంపీ మిథున్‌రెడ్డితో పీఏసీ సభ్యులు చింతల రామచంద్రారెడ్డి, కుటుంబ సభ్యులు

కలికిరి(వాల్మీకిపురం) : కూటమి నేతలు ఎంపీ మిథున్ రెడ్డిపై అక్రమ కేసు బనాయించి వేధింపులతో ఏమి సాధించారని వైఎస్సార్‌సీపీ పీఏసీ సభ్యులు, మాజీ చింతల రామచంద్రారెడ్డి ప్రశ్నించారు. జరగని లిక్కర్ కేసులో అరెస్టయి బెయిల్‌పై విడుదలైన ఎంపీ మిథున్ రెడ్డిని ఆయన నివాసంలో మాజీ ఎమ్మెల్యే కుటుంబ సభ్యులతో కలిసి మాట్లాడారు. అక్రమ కేసులు నిలబడవని తెలిసినా కూటమి నేతలు పైశాచికానందం కోసం వైఎస్సార్‌సీపీ నాయకులను జైలు పాలు చేస్తున్నారన్నారు. అక్రమ లిక్కర్ కేసు నుంచి ఎంపీ సచ్ఛీలుడుగా బటయపడాలని ఆకాంక్షించారు. మాజీ ఎమ్మెల్యే సతీమణి నీరజమ్మ, కుమారుడు, నియోజకవర్గ యువనేత చింతల సాయిక్రిష్ణారెడ్డి, ఆయన సతీమణి డాక్టర్ శ్రియ వారి వెంట ఉన్నారు.


మాజీ మంత్రి పరామర్శ



సీవీ మోహన్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

కేవీపల్లి : ఉమ్మడి రాష్ట్ర మాజీ అడ్వకేట్ జనరల్ సీవి మోహన్ రెడ్డి తల్లి చింతల సుభద్రమ్మ ఇటీవల మరణించారు. శుక్రవారం వగళ్ళలో సుభద్రమ దశదిన కర్మ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వారి స్వగృహానికి విచ్చేసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. సుభద్రమ్మ చిత్రటానికి నివాళులు అర్పించి ఆమె ఆత్మకు శాంతి కలగాలని ఆకాంక్షించారు. అరబిందో ఫార్మసీ అధినేత నిత్యానందరెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు గజ్జల శృతి, గజ్జల శీనురెడ్డి తదితరులు మాజీ మంత్రి వెంట పాల్గొన్నారు.

సీఈసీ మెంబర్ తిప్పారెడ్డికి సన్మానం



మదనపల్లె : వైఎస్సార్‌సీపీ సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్‌గా నియమితులైన మాజీ ఎమ్మెల్యే దేశాయితిప్పారెడ్డిని శుక్రవారం పార్టీనేతలు ఘనంగా సత్కరించారు. మున్సిపల్ వైస్‌చైర్మన్ జింకా వెంకటా చలపతి, నాయకులు విష్ణు, హరి, రహంతుల్లా, శంకర పాల్గొన్నారు.

డిజిటల్ బుక్‌తో కార్యకర్తలకు రక్షణ

పీలేరు : డిజిటల్ బుక్‌తోనే కార్యకర్తలకు రక్షణ ఉంటుందని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ దండు జగన్ మోహన్‌రెడ్డి, విద్యార్థి విభాగం రాష్ట్ర అధికారప్రతినిధి సుంకర చక్రధర్ అన్నారు. శుక్రవారం పీలేరు పట్టణంలో డిజిటల్ బుక్ క్యూఆర్ కోడ్ పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలపై తప్పుడు కేసులు, దౌర్జన్యాలు, బెదిరింపులు అధికమయ్యాయన్నారు. బాధిత వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలకు డిజిటల్ బుక్ అండగా ఉంటుందని, అన్యాయానికి గురైన ప్రతి ఒక్కరు డిజిటల్ బుక్‌లో నమోదు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ చంద్రారెడ్డి నీరజ, మహితాఆనంద్, షాకీర్, మధుసూదన్‌రెడ్డి, హరితపెద్దోడు, లక్ష్మీ, అరుణ, భువనేశ్వర్‌రెడ్డి, కాలని చిన్నా, నాగరాజమ్మ, సురేంద్రరెడ్డి, సీకే, సునీల్‌రెడ్డి, అల్లాబక్షు, మునీర్, సాంబశివారెడ్డి, ఎల్లప్ప, రియాజ్, తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తల కోసమే డిజిటల్‌బుక్

కలకడ : కార్యకర్తల కోసమే మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి డిజిటల్ బుక్‌ను ఏర్పాటు చేశారని ఎంపీపీ శ్రీదేవి, కన్వీనర్ కమలాకర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం కలకడ శ్రీనివాసరెడ్డి వ్యాపారసముదాయం ఆవరణంలో కార్యకర్తలతో కలిసి డిజిటల్‌బుక్ పోస్టర్లను విడుదల చేశారు. వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రెడ్‌బుక్ పేరిట కేవలం వైఎస్సార్ సీపీ కార్యకర్తలు, నాయకులను టార్గెట్‌గా చేసుకుని వేధిస్తోందన్నారు. క్యూఆర్ కోడ్ ద్వారా కార్యకర్తలు, నాయకులు తెలిపే సమస్యలు, ఫిర్యాదులు చేయవచ్చన్నారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు ఈశ్వర్‌నాయుడు, రవికుమార్, నాయకులు షావత్‌అల్లిఖాన్, మోహన్‌రాజ, కెఎస్ మస్తాన్, ద్వారకనాథరెడ్డి, జిలానీబాష, శ్రీనివాసులురెడ్డి, సద్దాం, కుమార్‌రెడ్డి, రెడ్డెప్పనాయుడు, లక్ష్మన్న, రామాంజులు, నటరాజ్, జాఫర్, అక్రంబాష, తదితరులు పాల్గొన్నారు.



పీలేరులో డిజిటల్‌బుక్ క్యూఆర్ కోడ్ పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు

డిజిటల్ బుక్ క్యూఆర్ కోడ్ పోస్టర్ల ఆవిష్కరణ

కేవీపల్లి : మండల పరిధిలోని వగళ్ళ గ్రామంలో శుక్రవారం డిజిటల్ బుక్ క్యూఆర్ కోడ్ పోస్టర్లను వైఎస్సార్‌సీపీ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అధికార పక్షం నుంచి అన్యాయాలు, దౌర్జన్యాలు, అక్రమాలను ఎదుర్కొనే వైఎస్సార్‌సీపీ నాయకులు కార్యకర్తల కోసం వైఎస్సార్ సీపీ డిజిటల్ బుక్‌ను ఆవిష్కరించిందన్నారు. క్యూఆర్ కోడ్‌తో నాయకులు, కార్యకర్తలు తమకు జరిగిన అన్యాయం, అక్రమాలను నమోదు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ వెంకటరమణారెడ్డి, నాయకులు ప్రభాకర్ రెడ్డి, జయరామ చంద్రయ్య, వెంకటసిద్దులు, రామకొండారెడ్డి, ద్వారకనాథరెడ్డి, శ్రీనివాసులురెడ్డి, సీకే ఎర్రంరెడ్డి, మహేష్ రెడ్డి, శ్రీనాథ్ రెడ్డి, మహేష్‌కుమార్‌రెడ్డి, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తల రక్షణ కోసమే..

కలికిరి : వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తల రక్షణ కోసమే వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి డిజిటల్ బుక్‌ను తీసుకువచ్చారని ఆ పార్టీ సీఈసీ సభ్యులు డాక్టర్ ఇక్బాల్ అహ్మద్‌ఖాన్, ఎస్ఈసీ సభ్యులు నల్లారి తిమ్మారెడ్డి, మండల పార్టీ కన్వీనర్ చింతల రమేష్‌కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం కలికిరిలో డిజిటల్ బుక్ క్యూఆర్ కోడ్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పాటైన నాటి నుంచి పాలనపై దృష్టి సారించకుండా కేవలం ప్రతిపక్ష నాయకులు, కార్యకర్తలపై కక్ష సాధింపు చర్యలపై దృష్టి పెట్టారని విమర్శించారు. కార్యక్రమంలో నాయకులు రత్నశేఖర్ రెడ్డి, మాసూం రఫీ, ఎస్టీడి హరి, మధుసూదన్‌రెడ్డి, రియాజ్‌అహ్మద్, రిజ్వాన్,ఎంబి హనీఫ్, ద్వారకనాథ రెడ్డి, ఇస్తియాక్, ధనుంజయ, మల్లికార్జున, రఘు, బావాజాన్, అశోక్, భాస్కర్‌రెడ్డి, ఓబుల్‌రెడ్డి, శామ్యూల్, భాను, మునిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కలకడ : డిజిటల్‌బుక్ క్యూఆర్ కోడ్ పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు



కలికిరిలో క్యూఆర్ కోడ్ పోస్టర్లను ఆవిష్కరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

జీఎస్టీ తగ్గింపుపై అవగాహన



కలికిరిలో జీఎస్టీ తగ్గింపుపై అవగాహన ర్యాలీ

కలికిరి : వ్యవసాయ పరికరాలపై కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ తగ్గింపును రైతులు సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ శాఖ వాల్మీకిపురం ఏడీఏ నాగప్రసాద్, ఎంపీడీ భానుమూర్తిరావు అన్నారు. సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కలికిరిలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యవసాయ యంత్రాలు, ట్రాక్టర్లు, డ్రిప్ పరికరాలు, బయోఫెస్టిసైడ్స్, సూక్ష్మపోషక ఎరువులు తదితరాలపై జీఎస్టీ తగ్గింపును వివరించారు. కార్యక్రమంలో ఏఓ హేమతల, ఎసీటీఓ సతీష్, డిప్యూడీ ఎంపీడీఓ రియాజ్‌మొహమ్మద్, ఎంఐఏఓ ఉమ, సర్పంచ్ ఎల్లప్ప, పంచాయతీ అభివృద్ధి కమిటీ చైర్మెన్ యోగేష్‌రెడ్డి, రైతు సేవా కేంద్రాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రైతులకు అవగాహన

రామసముద్రం : జీఎస్టీ తగ్గింపుపై శుక్రవారం మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాల్లో అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు వ్యవసాయాధికారి జాఫర్ తెలిపారు. రైతులకు ప్రభుత్వం 12 శాతం నుంచి 5 శాతానికి జీఎస్టీ తగ్గించడం వలన ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు. అలాగే వ్యవసాయ పనిముట్లు, ట్రాక్టర్, ట్రాక్టర్ టైర్లు, డ్రిప్ పరికరాలు, కిసాన్ డ్రోన్, పాలక్యాన్స్ వంటి వాటి మీద 12 శాతం నుంచి 5 శాతానికి తగ్గించారని రైతులకు తెలియజేశారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

మైనర్ డ్రైవింగ్ పూర్తి నిషేధం

- పిల్లలు వాహనాలు నడిపితే తల్లిదండ్రులపై కేసు నమోదు
- ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి
- మదనపల్లె సబ్ డివిజన్ పరిధిలో ప్రత్యేక తనిఖీలు

మదనపల్లె రూరల్ : మదనపల్లె పోలీస్ సబ్ డివిజన్ పరిధిలో మైనర్ డ్రైవింగ్ పూర్తిగా నిషేధమని డీఎస్పీ మహేంద్ర అన్నారు. శనివారం స్థానిక డీఎస్పీ కార్యాలయంలో వాహనాలు నడుపుతూ పట్టుబడిన మైనర్లు, వారి తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ నిర్వహించారు. తెలిసీ తెలియని వయస్సులో మైనర్లు వాహనాలు నడుపుతూ ప్రమాదాలకు కారణమవుతున్నారని, నిండు ప్రాణాలు బలి తీసుకుంటున్నారన్నారు. దీన్ని కట్టడి చేయాలనే ఉద్దేశంతో జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఆదేశాల మేరకు... మూడు రోజులుగా స్పెషల్ డ్రైవ్ నిర్వహించామన్నారు. మొత్తం 80 వాహనాలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. మైనర్ వాహనం నడిపితే, వాహన యజమానులైన తల్లిదండ్రులను ఏ-1గా, నడిపిన పిల్లవాడిని ఏ-2గా కేసు నమోదు చేస్తామన్నారు. పెద్ద మొత్తంలో జరిమానా విధిస్తామన్నారు. అలాగే పట్టణంలో కొంతమంది యువకులు మోటార్ బైక్‌లకు సైలెన్సర్ ఆల్టర్ చేసుకుని చెవులు చిల్లు పడేలా పెద్దశబ్దంతో ప్రజలను ఇబ్బందులు పెడుతున్నారన్నారు. అలాంటి వాహనాలను సీజ్‌చేసి, రైడర్‌తో పాటుగా సైలెన్సర్ బిగించిన మెకానిక్ మీద కేసు నమోదు చేస్తామన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించని ప్రతి ఒక్కరిని గుర్తించి, చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. స్మైలీ నవాజ్ పేరుతో టూవీలర్‌పై స్టంట్స్ నిర్వహిస్తూ ర్యాష్ డ్రైవింగ్ చేయడమే కాకుండా, ఇన్‌స్టాగామ్‌లో పోస్ట్‌చేసిన యువకుడిని అదుపులోకి తీసుకుని కౌన్సెలింగ్ నిర్వహించి, కేసు నమోదుచేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వన్‌టౌన్ సీఐ మహమ్మద్ రఫీ, ఎస్ఐలు అన్సర్‌బాషా, రహీముల్లా, పోలీస్‌సిబ్బంది పాల్గొన్నారు.



డీఎస్పీ కార్యాలయంలో మైనర్లు, తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ నిర్వహిస్తున్న డీఎస్పీ మహేంద్ర

సబ్ కలెక్టరేట్‌లో గాంధీజయంతి వేడుకలు

మదనపల్లె రూరల్ : జాతిపిత మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా గురువారం సబ్ కలెక్టరేట్‌లోని మహాత్మాగాంధీ విగ్రహానికి, సబ్ కలెక్టర్ చల్లా కల్యాణి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. భారత జాతిని ఏకతాటిపై నడిపించి బ్రిటీష్ సామ్రాజ్యంపై శాంతి, అహింసలతో పోరాడి దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన మహాత్ముడు చూపిన బాట, ఆయన ఆచరించిన విలువలు యువతరానికి ఆదర్శం కావాలన్నారు. అప్పుడే మనం కలలు కంటున్న నవ భారత నిర్మాణం సాధ్యం అవుతుందని చెప్పారు. అలాగే మాజీ ప్రధాని లాల్‌బహదూర్ శాస్త్రి ఇచ్చిన జై జవాన్..జై కిసాన్ నినాదం నేటికీ స్ఫూర్తిదాయకమన్నారు. కార్యక్రమంలో సబ్ కలెక్టర్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

శాంతిదూత మహాత్మాగాంధీ

కలకడ : మహాత్మాగాంధీ అహింసమార్గంతో స్వాతంత్ర్యం సాధించి ప్రపంచానికే శాంతిదూతగా నిలచారని ఎంపీపీ శ్రీదేవి అన్నారు. గురువారం గాంధీజయంతిని పురస్కరించుకుని స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో గాంధీజీ చిత్రపటానికి పూలమాలవేసి, నివాళి అర్పించారు. నేటి యువత గాంధీమార్గంలో నడవాలని కోరారు. మండల కో ఆప్షన్ సభ్యులు ఇనాయతుల్లా, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



మహాత్మాగాంధీ విగ్రహం వద్ద నివాళి అర్పిస్తున్న సబ్ కలెక్టర్ చల్లా కల్యాణి

ఉచిత గుండె వైద్య శిబిరం

మదనపల్లె రూరల్ : అక్లిన్ పాత్ ల్యాబ్స్, శ్రీ రామస్వామి హృదయాలయ హాస్పిటల్, డాక్టర్ అగర్వాల్ ఐ హాస్పిటల్ సంయుక్త నిర్వహణలో శని, ఆదివారాల్లో రెండురోజుల పాటు మెగా వైద్య రక్తపరీక్షల శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు నిర్వాహకులు సత్యవర ప్రసాద్, నింశిరాజ్ మైకా, సూర్యప్రతాప్ తెలిపారు. శుక్రవారం వారు మీడియాతో మాట్లాడుతూ..పట్టణంలోని బర్మావీధి సాయిబాబా గుడి కమిటీ ఆధ్వర్యంలో గుప్తా హాస్పిటల్ ఎదురుగా వైద్య రక్తపరీక్షల శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బెంగళూరుకు చెందిన నారాయణ హృదయాలయ వైద్యులు డాక్టర్.చంద్రశేఖర్, హేమప్రియ..గుండెకు సంబంధించి ఉచితంగా చికిత్సలు, ఈజీసీ సేవలు అందిస్తారన్నారు. గుండెకు సంబంధించి బైపాస్‌సర్జరీ అవసరమైన వారికి డాక్టర్. ఎన్‌టీఆర్ వైద్యసేవ ద్వారా ఉచితంగా ఆపరేషన్ చేయనున్నట్లు తెలిపారు. అలాగే డాక్టర్ అగర్వాల్ దృష్టి ఐ హాస్పిటల్ డాక్టర్.వంశీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఉచితంగా కంటిపరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అక్లిన్ పాత్ ల్యాబ్స్ ఆధ్వర్యంలో ఉదయం 6 గంటల నుంచి 11 గంటలవరకు రూ.6,500 విలువచేసే వైద్య పరీక్షలు రూ.1,100కే అందిస్తున్నట్లు తెలిపారు. బీపీ, షుగర్‌తో బాధపడుతున్న వారు ఉచిత చికిత్సలు పొందాలన్నారు. వివరాలకు 8179446777, 9845982679, 7674939997 సంప్రదించాలన్నారు.

కార్యకర్తలకు అండగా ఉంటాం

– ఏపీ ఎండీసీ మాజీ డైరెక్టర్ హరీష్ రెడ్డి



ప్రసన్నాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న హరీష్‌రెడ్డి

కలికిరి(వాల్మీకిపురం) : అధికార పార్టీ దౌర్జన్యాలు, అక్రమాలకు ఎవ్వరూ భయపడాల్సిన అవసరం లేదని, నాయకులు, కార్యకర్తలకు అండగా ఉంటానని ఏపీ ఎండీసీ మాజీ డైరెక్టరు హరీష్ రెడ్డి అన్నారు. గండబోయనపల్లిలోని అతిథిగృహంలో ఆయన స్థానిక నాయకులు, కార్యకర్తలను కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ హయాంలో రాజకీయాలతీతంగా ప్రతి ఒక్కరికీ సంక్షేమం అందితే.. కూటమి ప్రభుత్వం ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా పూర్తి స్థాయిలో అమలు చేయలేక అధికారం చేపట్టిన అనతికాలంలోనే చతికిలపడింది దన్నారు. అనంతరం బీదవాండ్లపల్లిలో నూతనంగా నిర్మించిన శ్రీప్రసన్నాంజనేయస్వామి ఆలయంలో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి హాజరై పూజలలో పాల్గొన్నారు.

విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తే లక్ష్యం

డీవైఈఓ లోకేశ్వరరెడ్డి

మదనపల్లె సిటీ : విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తే లక్ష్యంగా టీచర్లు పని చేయాలని మదనపల్లె డీవైఈఓ లోకేశ్వరరెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక గ్రీన్‌వ్యాలీ స్కూల్‌లో కొత్తగా ఎంపికైన 400 మంది టీచర్లకు శిక్షణ కార్యక్రమం ప్రారంభించారు. 10వతేదీ వరకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శిక్షణ కార్యక్రమలను సద్వినియోగం చేసుకుని విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించాలన్నారు. కొత్తగా నియమితులైన ఉపాధ్యాయుల శిక్షణ అనంతరం ఈనెల 11,12 తేదీల్లో కౌన్సెలింగ్ నిర్వహించి నియామక ఉత్తర్వులు జారీ చేయనున్నట్లు తెలిపారు. 13న వారికి కేటాయించిన పాఠశాలలో రిపోర్టు చేయాల్సి ఉంటుందన్నారు. ఉపాధ్యాయుల శిక్షణ పూర్తిగా రెసిడెన్షియల్ తరహాలో నిర్వహిస్తున్నామన్నారు. టీచర్లు అందరూ సద్వినియోగం చేసుకుని, బోధనలో మెలకవులు నేర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో సమగ్రశిక్ష సీఎంఓ కరుణాకర్, ఎంఈఓలు ప్రభాకర్‌రెడ్డి, రెడ్డిశేఖర్, కోర్సు డైరెక్టర్లు శ్రీనివాసులు, మహమ్మద్‌ఖాన్, చంద్రకళ, మోటివేటర్ రామమూర్తి, రిటైర్డ్ లెక్చరర్ రంగారెడ్డి,దివాకర్, ఉమ్మడి కడప జిల్లాలకు చెందిన 400 మంది నూతన టీచర్లు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డీవైఈఓ లోకేశ్వరరెడ్డి

వైఎస్సార్ సీపీ బలోపేతానికి కృషి చేయాలి

మదనపల్లె రూరల్ : వైఎస్సార్ సీపీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని నియోజకవర్గ సమన్వయకర్త నిసార్‌అహ్మద్ అన్నారు. శుక్రవారం అమ్మచెరువు మిట్ట ప్రాంతంలో పర్యటించిన ఆయన ప్రజలతో సమావేశమయ్యారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో కుల,మత,పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ అందిన సంక్షేమం, అభివృద్ధిని వివరించారు. కూటమిప్రభుత్వం 15 నెలల పాలనలో రెడ్‌బుక్ రాజ్యాంగం అమలులో భాగంగా వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలపై తప్పుడు కేసులు బనాయించి రాక్షసానందం పొందడం తప్పితే చేసిందేమీలేదన్నారు. స్థానిక సంస్థలు త్వరలో జరగనున్న నేపథ్యంలో ప్రజాసమస్యలను గుర్తించి, వాటి పరిష్కారంలో ప్రజలకు అండగా నిలవాలన్నారు.



ముస్లిం సోదరులతో మాట్లాడుతున్న నిసార్ అహ్మద్

తంబళ్లపల్లెలో హర్షవర్ధన్‌రెడ్డి అంత్యక్రియలు

తంబళ్లపల్లె : మాజీ ఎమ్మెల్యే టీఎన్ అనసూయమ్మ కుమారుడు, పారిశ్రామికవేత్త టీఎన్ హర్షవర్ధన్‌రెడ్డి (77) భౌతికకాయానికి శుక్రవారం స్వగ్రామం తంబళ్లపల్లె టీఎన్ మామిడి వనంలో దహనక్రియలు నిర్వహించారు. హర్షవర్ధన్‌రెడ్డి భౌతికకాయాన్ని మదనపల్లె నుంచి ఊరేగింపుగా తంబళ్లపల్లెకు తీసుకువచ్చారు. పలువురు ప్రముఖులు నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పారిశ్రామికవేత్త టీఎన్ విజయనారాయణరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు రెడ్డివారి రాజశేఖరరెడ్డి, నవాజ్‌బాషా, టీఎస్ పవన్ కుమార్‌రెడ్డి, వెలుగు ఉదయమోహన్‌రెడ్డి, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

జయములివ్వు.. జగన్మాతా



మదనపల్లె: రాజరాజేశ్వరిగా లలితత్రిపురసుందరిదేవి

మదనపల్లెలో దసరా వేడుకలు అంబరాన్నంటాయి. అమ్మవారి దర్శనాలకు పోటెత్తిన భక్తులతో ఆలయాలు కిటకిటలాడాయి. యువతీ,యువకులు జమ్మిచెట్టుకు పూజలు చేసి, జమ్మి ఆకు పెద్దలకు అందించి ఆశీర్వాదం తీసుకున్నారు. దేవళంవీధిలోని సోమేశ్వరస్వామి ఆలయంలో శ్రీలలితత్రిపుర సుందరిదేవిని రాజరాజేశ్వరి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. నీరుగట్టువారిపల్లెలోని చౌడేశ్వరి ఆలయంలో ఉదయం అర్చకులు సతీష్‌శర్మ అభిషేకాలు, హోమాలు నిర్వహించారు. అమ్మవారు రాజరాజేశ్వరి అలంకారంలో భక్తులకు దర్శనం కల్పించారు. స్థానిక వాసవీభవన్‌వీధిలోని శ్రీవాసవీ కన్యకా పరమేశ్వరదేవి ధనలక్ష్మి అలంకారంలో అందరిని ఆకట్టుకుంది. సుమారు రూ.80 లక్షల వరకు కరెన్సీనోట్లతో అమ్మవారి అలంకరించారు. ఆలయం చుట్టూ కరెన్సీ నోట్లతో తోరణాలుగా వేలడదీశారు. రూ.500, రూ.200, రూ.100,రూ.50, రూ.20, రూ.10 నోట్లతో అమ్మవారిని సుందరంగా అలంకరించారు. కరెన్సీ నోట్లతో అమ్మవార ధగధగ మెరిపోయారు. రామసముద్రం మండలం గుంతయంబాడిలో ప్రత్యేక అలంకరణలో చౌడేశ్వరిదేవి భక్తులకు దర్శనమిచ్చారు. అలాగే పీలేరు ప్రభుత్వాసుపత్రి ఆవరణలో వెలసిన శ్రీరౌద్రాల అంకాళమ్మవారు గురువారం రాజరాజేశ్వరిదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం అమ్మవారికి ఊంజల్ సేవ నిర్వహించారు. కన్యకాపరమేశ్వరి ఆలయంలో అమ్మవారు మహిసాసురమర్ధిని రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. కలికిరి, వాల్మీకిపురం, గుర్రంకొండ, కేవీపల్లె, కలకడ, బి.కొత్తకోట, ములకలచెరువు, పెద్దతిప్పసముద్రం మండలాల్లో శరన్నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.

– సాక్షి నెట్‌వర్క్



రామసముద్రం : ప్రత్యేక అలంకరణలో చౌడేశ్వరి దేవి



కలికిరి : రాజరాజేశ్వరి దేవిగా ఎల్లమ్మ తల్లి



కలకడ : ప్రత్యేక అలంకరణలో చౌడేశ్వరిదేవి



గుర్రంకొండ: రాజరాజేశ్వరీదేవి అలంకారంలో రెడ్డెమ్మతల్లి



అమ్మవారి పూజల్లో నిస్సార్‌అహ్మద్



బి.కొత్తకోట: దుర్గాదేవికి పూజలు చేస్తున్న బాలసుబ్రమణ్యం



పీలేరులో ఊంజల్‌సేవలో రౌద్రాల అంకాలమ్మ